# కాబ్లర్! కాబ్లర్!

కొండ....

ఆ కొండ దగ్గర రాజభవనం — అంద
రాజు - జాగ్రత్తగా మరీ వంగిపోయి
చెయ్యటానికి సేవక జనం....

కొండకి బాగా ఇవతల—ఓ చెప్పులు క
వాడు - జాగ్రత్తగా, మరీ ఇరిగా పెంచ
పోవడానికి వీలుగా అరడజను సంతానం
అందర్లోకి ఆఖరివాడు మూడేళ్ళవాడు -
పుడు బండిలో కూర్చున్న అల్లరే - చా
'బ్రిలియంట్' అని అంతా అంటారు చచ్చిన

○ ○ ○

ఆ మధ్య క్రిస్‌మస్ వచ్చినప్పుడు....

"కాల్ ది కోబ్లర్"

(చెప్పులుకుట్టేవాణ్ణి పిలవండ్రా) అన్నా
ది కింగ్ - వాళ్ళు 'అలాగే' అనేలోపుగ
చెప్పులుకుట్టేవాణ్ణే తెచ్చారు.

సేమ్యా అనుకుని మర్చిపోయి వానపాము
మింగేసినట్టు అష్ట వంకర్లూ పోయాడు రా
ముందు అతను. రాజుగారు కాఫీకి బదు
డిస్టెంపర్ తాగినట్టు చూసేడు ఇతగాడికేసి-

"ఊ ...డిజైన్ తీసుకో"

అతను ఓ తెల్ల కాయితం రాజుగారి పాదా
కింద పెట్టి—ఆయన పాదాల ఆకారాన్ని పె
ల్‌తో రాసుకుని, పెన్సిల్ చెవిలో పెట్టుకు
లేచాడు.

"వాడ్డూయూ టేక్ ?!" అన్నారాయ

"కుర్రముండవాళ్లు అల్లరెడుతున్నార
ఓ క్రిస్‌మస్‌ట్రీ, కేక్స్ అండ్ పల్స్" అని ఇదిగ
అడిగాడు.

"ఊ" అన్నారు రాజు -

○ ○ ○

ఇంటికొచ్చిన చెప్పులు కుట్టేవాడు రాజువా
పాదాల ఆకారం రాసుకున్న కాయితాన్ని
క్రిస్‌మస్ ట్రీ ఎక్సెట్రాలని పెళ్ళాం చేతికిచ్చి
తోలు కొండానికి బజారు వెళ్ళాడు-

ఆవిడ వాటిని ఎల్లా జాగ్రత్త చేసిందోమరి.

బ్రిలియంట్ చైల్డ్‌కి బ్రిలియంటున్నర ఐడియా వచ్చింది - తండ్రికి సాయపడాలని....

రాజువారి పాదాల డిజైన్‌ని చూసి, మళ్ళీ చూసి, కొంచెం మళ్ళీ చూసి ఆ కాయితం డిజైన్‌మీద కూర్చుని అదే సైజు కాయితాల (అక్కడే వున్నాయిగామరి) మీద ఓ ఇరవై ముఫ్ఫయి డిజైన్లు గీసేసేడు (పెన్సిలు పట్టుకోవడం బాగారాదు - ఎలా చిక్కిందో పెన్ను పుచ్చుకుని రాసేసేడు అన్ని....)

'చాలా బాగా కుదిరాయి' అనుకున్నాడు అవి గీసి - (మైకెలేంజిలోలాగ....), అలా ఇం కొన్ని గీస్తూ గీస్తూంటే.... నిద్రపట్టేసింది.

మిగత పిల్లలకీ, వాళ్ళమ్మకీ క్రిస్‌మస్ ట్రీ డెకరేషన్ పూర్తయింది.

'చెప్పులుకుట్టేవాడు' తిరిగొచ్చాడు.... ఏదీ! ఆ వొరిజినల్ డిజైన్ అక్కడ లేందే! చచ్చినా కనబళ్ళేదు.

ఖంగళీ అవకతవకలో, గంగ వెర్రులెత్తిపోయాడు. జుత్తు పీక్కున్నాడు. గందరగోళంగా హడావుడిపడ్డాడు.

చాలా వర్రీ అయిపోయాడు, విపరీతంగా వర్రీ అయిపోయాడు 'బ్రిలియంట్ట్ చైల్డ్' నిద్రబోతున్నాడు. ఆవిడ కేక్స్ సమానంగా కోసిపెడుతోంది.

ఇంటిముందరి "షీ బఫెలో"తో సహా అందర్నీ తిట్టాడు.

బ్రిలియంట్‌చైల్డ్ నిద్దరోతున్నాడు.

'సరే' అనుకుని పసివాడు - చీ చీ.... లాలా గీసిన డిజైన్ల ప్రకారం - రాజుగారు కిట్ట కండా (నెంబరు థీరీ ప్రకారమా ?) ఓ పాతిక డిజైన్లతో చెప్పులు తయారుచేసి....

రాజుగారి ముందర నిలబడ్డాడు. ఆయన దగ్గి, చెయ్యి చూపాడు 'ఇలా తెమ్మ'న్నట్టు.

(చిత్రం) వాటిల్లో ఒకటి అచ్చంగా, సుభ్భరంగా రాజుగారి పాదాలకి సరిపోయింది!! (ప్రజలకి వారి ఆలోచనల మాటేమో గాని)

○ ○ ○

**ఉపసంహారం**

రాజు, ది కోబ్లర్' లేడి కోబ్లర్. పిల్లల్తో సహా సంతోషించారు.

ఆ మర్నాడు రాజుగారి పాదాల 'వొరిజినల్ డిజైన్' చెత్త కుండీలో దొరికింది మునిసిపల్ డిపార్ట్‌మెంట్ వారికి—

వాళ్ళెలా గుర్తుపట్టారో గానీ అంతా వంగి సెల్యూట్ చేశారు.

○ ○ ○

(నిజమే ఈ కథ ఓ ఇంగ్లీషుది - ఎప్పుడో ఎక్కడో చదివేను - చాలా చిన్నకథ - ఏ కలెక్షన్‌లోదో, ఎవరు రాసేరో అసలు గుర్తులేదు. కానీ ఆ సంపుటిలో "ది బ్లూ డాన్యూబ్" అనే కథ -(పేరుమాత్రమే గుర్తు) కూడా వుండాలి- ఆ సంపుటి పేరు, రచయిత పేరు ఎవరికైనా తెలుసేమో చూడండి కాస్త)

—శివాజీ


100 ml బాటిలు కొని

87 పైసలు ఆదా చేసుకోండి

'క్రివేణి' ఇంకు




ఇప్పుడు లాభకరమైన ప్యాకింగులో
100ml పాలిథీన్ బాటిల్సులో దొరుకుచున్నది.
100ml బాటిలు 1కి వెల రు. 2-80
60ml బాటిలు 1కి వెల రు. 2-20
(స్థానిక పన్నులు అదనం)
వినియోగదార్ల లాభమునకుగాను ప్రకటించుచున్నాము.
తయారు చేయువారు :

కృష్ణవేణి ఇంకు ఫ్యాక్టరీ
751, తిరువత్తియూరు హైరోడ్, మద్రాసు-600081